నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

**ఎస్సీ వర్గీకరణ కమిటీ**

షెడ్యూల్డ్ క్యాస్ట్ ఉప కులాల వర్గీకరణకు కేంద్ర క్యాబినెట్ కార్యదర్శి నేతృత్వంలో కమిటీని కేంద్రం ఏర్పాటు చేసింది. ఎస్సీ ఉపవర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్ట్ తీర్పు ఇవ్వడంతో ఈ మేరకు కేంద్రం కమిటీని ఏర్పాటు చేసింది.

nipuna
Every Wednesday Free Supplement
03.
4 డిసెంబర్ 2024
పేజీలు 12

**ఐఐటీ, మెడిసిన్ ఫౌండేషన్**

- ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు ఐఐటీ, మెడిసిన్ శిక్షణ ఇవ్వనున్నారు. ఎనిమిదో తరగతి నుంచి ప్రారంభించారు. 2024-25లో 54 కేంద్రాల్లో శిక్షణ ప్రారంభమైంది.

## కమిటీలు

**ఉద్యోగుల సమస్య పరిష్కారానికి**

- రాష్ట్రంలోని ఉద్యోగుల పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చైర్మన్‌గా మంత్రి వర్గ ఉపసంఘాన్ని నియమించారు. సభ్యులుగా ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ ఉంటారు. ప్రత్యేక ఆహ్వానితుడిగా కేశవరావు వ్యవహరిస్తారు.



**ఎస్సీ వర్గీకరణకు**

- ఎస్సీ వర్గీకరణపై సమగ్ర అధ్యయనం చేసేందుకు హైకోర్ట్ విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ షమీమ్ అక్తర్ నేతృత్వంలో ప్రభుత్వం ఏక సభ్య కమిషన్‌ను నియమించింది. బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి 60 రోజుల్లో నివేదిక ఇవ్వాలని సూచించింది.

**మూసీ నది నిర్వాసితులకు**

- మూసీనది ప్రక్షాళనలో భాగంగా నిర్వాసిత కుటుంబాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇప్పటికే నది పరిధిలోని నివాసాలు కోల్పోయిన బాధిత కుటుంబాలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లను కేటాయించనున్నారు. సెర్ప్ సీఈవో చైర్మన్‌గా, జీహెచ్ఎంసీ కమిషనర్ వైస్ చైర్మన్‌గా ఉంటారు. ఇందులో మొత్తం 14 మంది సభ్యులు.

**ప్రకృతి పర్యాటకం అభివృద్ధిపై**

- రాష్ట్రంలో అటవీ ప్రాంతాల్లోపల, వెలుపల పర్యాటక అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించింది. పర్యాటక అభివృద్ధి అవకాశాలున్న ప్రదేశాలను గుర్తించి, ఆ ప్రాంతంలో ప్రాజెక్టుల అభివృద్ధిపై అధ్యయనం చేసేందుకు కమిటీని నియమించింది. ఇందులో 15 మంది సభ్యులు ఉంటారు. అటవీ శాఖ మంత్రి చైర్మన్‌గా వ్యవహరిస్తారు.

**జీవో 317**

- రాష్ట్రంలో జిల్లాలు, జోన్లు, మల్టీజోన్ల పునర్విభజనతో తలెత్తిన ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించారు. ఇది తన నివేదికను సమర్పించింది. దీనికి దామోదర రాజనర్సింహ నేతృత్వం వహించారు. అలాగే జీవో 46 అమలు కారణంగా ఎదురవుతున్న సమస్యలకు ఇది పరిష్కారాన్ని చూపుతుంది.

**గ్యారంటీల అమలు**

- ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఒక మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించింది. దీనికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నాయకత్వం వహిస్తారు.

**ధరణిపై**

- భూ సమస్యల పరిష్కారానికి ధరణి పోర్టల్‌పై ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీకి నవీన్ మిట్టల్ నేతృత్వం వహించారు. ఇందులో కోదండరెడ్డి, రేమండ్ పీటర్, సునీల్, మధుసూదన్ సభ్యులు.

**రైతు భరోసా**

- రైతు భరోసాపై ఏర్పాటు చేసిన ఉప కమిటీకి చైర్మన్‌గా మల్లు భట్టి విక్రమార్క వ్యవహరించారు. ఇందులో తుమ్మల నాగేశ్వర రావు, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సభ్యులు.

**న్యాయ విచారణలు**

- కాళేశ్వరం ఎత్తిపోతల పథకం, యాదాద్రి-భద్రాద్రి విద్యుత్ కేంద్రాల నిర్మాణం, ఛత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్ కొనుగోలు ఒప్పందంపై న్యాయ విచారణ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.
- కాళేశ్వరం ఎత్తిపోతల పథకానికి సంబంధించి సుప్రీంకోర్ట్ విశ్రాంత న్యాయమూర్తి పినాకి చంద్రఘోష్ నేతృత్వం వహిస్తున్నారు.
- విద్యుత్ స్టేషన్లకు సంబంధించి మదన్ భీమ్ రావ్ లోకూర్ నేతృత్వం వహిస్తున్నారు.

## సదస్సులు

**ఫార్మాస్యూటికల్ కాంగ్రెస్**

- 73వ ఇండియన్ ఫార్మాస్యూటికల్ కాంగ్రెస్ సదస్సును హైదరాబాద్‌లో జూలై 5 నుంచి 7 వరకు నిర్వహించారు. హైదరాబాద్‌లో బాహ్య వలయ రహదారి, ప్రాంతీయ వలయ రహదారి మధ్యలో ఫార్మా క్లస్టర్లను, ఔషధ పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ఈ సదస్సులో ప్రకటించింది.



**వరిపై సదస్సు**

- జూన్ 7, 8 తేదీల్లో ప్రపంచ స్థాయి వరి సదస్సును హైదరాబాద్‌లో నిర్వహించారు. తక్కువ వ్యయంతో ఎక్కువ దిగుబడినిచ్చే రకాలను అభివృద్ధి చేయాలని నిర్ణయించారు.

**ఏఐ సదస్సు**

- 'ప్రతి ఒక్కరి కోసం కృత్రిమ మేధ' అనే ఇతివృత్తంతో సెప్టెంబర్ 5, 6 తేదీల్లో హైదరాబాద్‌లో ఏఐ సదస్సు నిర్వహించారు. ఏఐ నగర ప్రాజెక్టును కూడా ఇందులోనే తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది.

## వార్తల్లో నిలిచిన దేశాలు

## ఆసియా

**జపాన్**

- యూనికార్న్ మస్త్‌పై భారత్, జపాన్ ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. యుద్ధ విమానాల్లో వినియోగించిన నిర్మాణం ఇది.
- ప్రపంచంలోనే తొలిసారి చెక్క ఉపగ్రహాన్ని జపాన్ శాస్త్రవేత్తలు ప్రయోగించారు.
- జపాన్ ప్రధానిగా శిగెరు ఇషిబా ఎన్నికయ్యారు.
- మహాత్మాగాంధీ ప్రతిమను టోక్యోలో ఆవిష్కరించారు.
- మినామి-తొరిషిమా దీవిలో అరుదైన ఖనిజాలను గుర్తించారు.



- ప్రపంచంలో తొలిసారి 6జీ పరికరాన్ని జపాన్‌లో ఆవిష్కరించారు.
- చంద్రుడిపై ప్రయోగానికి భారత్, జపాన్ ఎల్‌యూపీఈఎక్స్ ప్రయోగించేందుకు అంగీకారం కుదిరింది.

**మలేషియా**

- తమ సంబంధాలను సమగ్ర, వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి పెంచుకోవాలని భారత్, మలేషియా నిర్ణయించాయి.

**ఫిలిప్పీన్స్**




- భారత్, ఫిలిప్పీన్స్ మధ్య 75 సంవత్సరాల దౌత్య సంబంధాలు పూర్తయిన సందర్భంగా ఒక స్మారక స్టాంప్‌ను విడుదల చేశారు.
- ఫిలిప్పీన్స్‌కు బ్రహ్మోస్ క్షిపణి ఎగుమతిని భారత్ ప్రారంభించింది.

**నేపాల్**

- నేపాల్ నూతన ప్రధానిగా కేపీ శర్మ ఓలి నియమితులయ్యారు.
- రూ.100 నోట్ల కరెన్సీపై లింపియాధురా, లిపులేక్, కాలాపాని చిత్రాలను ముద్రించాలని వివాదాస్పద నిర్ణయం తీసుకుంది. ఇవి తమకు చెందినవని భారత్ వాదిస్తుంది.
- నేపాల్ కోసం భారత్ మునాల్ అనే ఉపగ్రహాన్ని ప్రయోగించనుంది.

**దక్షిణ కొరియా**

- ప్రపంచంలో తొలిసారి హయోడోల్ పేరుతో రోబోను రూపొందించారు. ఇదే దేశంలో రోబోట్ ఆత్మహత్యకు పాల్పడినట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. కుక్క మాంసాన్ని వాణిజ్యం చేయకుండా నిషేధాన్ని విధించింది దక్షిణ కొరియా.

**సింగపూర్**

- భారత సంతతికి చెందిన ప్రశాంతి రామ్‌కు సింగపూర్ అత్యున్నత సాహిత్య పురస్కారం లభించింది. అలాగే సింగపూర్‌లో కొత్తగా భారత్ 'ఇన్వెస్ట్ ఇండియా' అనే కార్యాలయాన్ని ప్రారంభించింది.



**థాయ్‌లాండ్**

- థాయ్‌లాండ్ పర్యాటక అభివృద్ధి కోసం సోనూసూద్‌ను రాయబారిగా నియమించారు.
- స్వలింగ వివాహాలకు అనుకూలంగా బిల్లును ఆమోదించింది.
- థాయ్‌లాండ్ కొత్త ప్రధానిగా శిన్వతారా నియమితులయ్యారు.

**భూటాన్**

- మేధో ఆహ్లాద నగరాన్ని నిర్మించాలని భూటాన్ నిర్ణయించింది. ఈ తరహా నగరం ప్రపంచంలో మొదటిది. ఇందుకు 100 మిలియన్ డాలర్ల బాండ్లను విడుదల చేయనుంది.
- ప్రధాని మోదీకి భూటాన్ రాజు అత్యున్నత పౌర పురస్కారాన్ని ఇచ్చారు.
- పులుల సంరక్షణకు అదనంగా నిధులను సమీకరించాలని భూటాన్‌లో నిర్వహించిన సమావేశంలో నిర్ణయించారు. దీన్ని పారో స్టేట్‌మెంట్‌గా పేర్కొంటున్నారు.

**వియత్నాం**

- టులామ్ వియత్నాం నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. గుజరాత్‌లోని లోథాల్‌లో మారిటైమ్ హెరిటేజ్ కాంప్లెక్స్ నిర్మాణానికి భారత్, వియత్నాం ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి.

**శ్రీలంక**

- శ్రీలంక నూతన అధ్యక్షుడిగా అనుర కుమార దిసనాయకే ఎన్నికయ్యారు. నూతన ప్రధానిగా హరిణి అమరసూరియా బాధ్యతలు స్వీకరించారు.
- ఐఐటీ మద్రాస్ తన కొత్త శాఖను శ్రీలంకలోని ఖాండిలో ఏర్పాటు చేసింది.

**మయన్మార్**

- సిట్వే పోర్ట్ నిర్వహణకు భారత్, మయన్మార్ మధ్య ఒప్పందం కుదిరింది. అలాగే మయన్మార్‌తో స్వేచ్ఛా సంచార ఒప్పందాన్ని భారత్ ఉపసంహరించుకుంది.

**చైనా**

- వివాదాస్పద ప్రాంతాల నుంచి బలగాల ఉపసంహరణకు భారత్, చైనా అంగీకరించాయి. అలాగే ప్రపంచంలోనే తొలిసారి కార్బన్ ఫైబర్ హైస్పీడ్ రైలును చైనాలో ఆవిష్కరించారు.

**ఇండోనేషియా**

- ప్రపంచంలోనే అతిపురాతన గుహ రాతి చిత్రకళ ఇటీవల ఇండోనేషియాలో గుర్తించారు. అలాగే భారత్, ఇండోనేషియా మధ్య 75 సంవత్సరాల దౌత్య సంబంధాలు పూర్తయ్యాయి. ఈ దేశానికి కొత్త అధ్యక్షుడిగా ప్రబోబో సుబియాంటో ఎన్నికయ్యారు.

**బంగ్లాదేశ్**



- రిజర్వేషన్లకు సంబంధించి బంగ్లాదేశ్‌లో తీవ్ర స్థాయిలో ఉద్యమాలు రావడంతో ఆ దేశ ప్రధాని షేక్ హసీనా దేశం విడిచి వెళ్లారు. తాత్కాలికంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వానికి నోబెల్ గ్రహీత మహ్మద్ యూనస్ నేతృత్వం వహిస్తున్నారు.

**యూఏఈ**

- భారత రాజ్యాంగాన్ని పోలిన నమూనాను యూఏఈలోని షార్జా ఇంటర్నేషనల్ బుక్ ఫెయిర్‌లో ప్రదర్శించారు.
- ప్రపంచంలోనే తొలిసారి ఎయిర్‌ట్యాక్సీ స్టేషన్‌ను దుబాయ్‌లో ఏర్పాటు చేశారు.
- అల్లు అర్జున్ మైనపు చిత్రాన్ని యూఏఈలోని మేడం టుస్సాడ్స్ మ్యూజియమ్‌లో ఆవిష్కరించారు.
- బరాక్ అణు రియాక్టర్‌ను యూఏఈలో అందుబాటులోకి తెచ్చారు.
- పర్యావరణ మార్పు కోసం కృషి చేసే వారికి బ్లూ రెసిడెన్సీ వీసాను ప్రవేశపెట్టారు.
- ప్రపంచంలోనే తొలి 3డీ విద్యుత్ అబ్రాను యూఏఈలో ఆవిష్కరించారు.
- పౌర అణు ఒప్పందాన్ని భారత్, యూఏఈ కుదుర్చుకున్నాయి.

**మాల్దీవులు**

- స్థానిక కరెన్సీలను వాణిజ్యానికి వినియోగించాలని భారత్, మాల్దీవులు అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి.

**సౌదీ అరేబియా**

- 4000 సంవత్సరాల నాటి కోట గోడ నగరాన్ని సౌదీ అరేబియాలో గుర్తించారు.
- ప్రపంచంలోనే తొలిసారిగా 3డీ మసీదును ఆవిష్కరించారు. అదే విధంగా అతిపెద్ద భవనాన్ని కూడా నిర్మిస్తున్నారు

**పాకిస్థాన్**

- సింధూ నది జలాలకు సంబంధించి భారత్ పాకిస్థాన్‌కు నోటీసులు జారీ చేసింది. దీన్ని పునఃసమీక్షకు భారత్ పట్టుబడుతుంది.

**ఇరాన్**

- చాహబర్ పోర్ట్‌ను మరో పదేళ్ల పాటు నిర్వహించేందుకు భారత్, ఇరాన్ మధ్య ఒప్పందం కుదిరింది.

**జోర్డాన్**

- ప్రపంచంలో తొలిసారి కుష్ఠు రహిత దేశంగా జోర్డాన్ నిలిచింది.

**ఇజ్రాయెల్**

- పాలస్తీనా శరణార్థుల కోసం పనిచేసే ఐక్యరాజ్య సమితి సంస్థను అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థగా ఇజ్రాయెల్ ప్రకటించింది. అలాగే తమ దేశంలోకి యూఎన్ సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్‌పై నిషేధం విధించింది.

**తజికిస్థాన్**

- హిజాబ్‌ను నిషేధిస్తూ నిర్ణయం తీసుకుంది.

**అర్మేనియా**

- భారత్ నుంచి అతి ఎక్కువగా ఆయుధాలు దిగుమతి చేసుకుంటున్న దేశం అర్మేనియా. అలాగే రష్యా నేతృత్వంలోని సీఎస్‌టీవో నుంచి నిష్క్రమించింది.

## ఆఫ్రికా

- మలేరియా కట్టడి కోసం ఆఫ్రికా దేశాలు నిర్ణయించాయి. యాండిలో చర్చించి ప్రకటనను వెలువరించాయి. మలేరియా కట్టడికి అవసరమైన మౌలిక సదుపాయాలను పెంచుతారు.
- ఆఫ్రికా దేశాలతో వాణిజ్యం పెంపునకు ఎగ్జిమ్ బ్యాంక్ నైరోబీలో శాఖను ప్రారంభించింది.
- రానున్న ఏడేళ్లలో భారత్, ఆఫ్రికా 200 బిలియన్ డాలర్ల వాణిజ్యాన్ని పెంపొందించుకోవాలని నిర్ణయించాయి.

**గబాన్**

- కొత్త రాజ్యాంగాన్ని రచించుకోవాలన్న ప్రజాభిప్రాయ సేకరణకు గబాన్ దేశస్థులు ఆమోదం తెలిపారు. అధ్యక్షుడికి ఏడు సంవత్సరాల పదవీ కాలం ఉండనుంది. కేవలం రెండు పర్యాయాలు మాత్రమే పని చేయాలి. ప్రధాన మంత్రి పదవిని రద్దు చేశారు.

**బోట్స్‌వానా**

- డ్యుమా బోకో అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద వజ్రం బోట్స్‌వానాలో లభించింది.

**కాంగో**

- ఈ దేశాధ్యక్షుడిగా ఫెలిక్స్ షిశెకెడి ఎన్నిక కాగా, తొలి మహిళా ప్రధానిగా సుమిన్వ తులుకా నియమితులయ్యారు.

**దక్షిణాఫ్రికా**

- మే 10 నాటికి దక్షిణాఫ్రికాలో జాతి వివక్ష ముగిసి 30 సంవత్సరాలు పూర్తయ్యింది. ఆ దేశానికి నూతన అధ్యక్షుడిగా సిరిల్ రామఫోసా ఎన్నికయ్యారు
- వచ్చే ఏడాది జీ-20 సమావేశాలు దక్షిణాఫ్రికాలో జరగనున్నాయి.
- నెల్సన్ మండేలా జీవనకాల సాఫల్య పురస్కారాన్ని వినోద్ గంటారాకు ఇచ్చారు.

**రువాండ**

- ఐక్యరాజ్య సమితి జల ఒప్పందంలో రువాండ చేరింది.

**కామెరూన్**

- నగోయ ప్రోటోకాల్‌లో సంతకం చేసింది. అలాగే తమ దేశంలోని చిన్నారులకు అందరికీ మలేరియా రాకుండా మస్కిరోక్స్ వ్యాక్సిన్ ఇవ్వాలని నిర్ణయించింది.

**జిబౌటి**

- మలేరియాను అరికట్టేందుకు జన్యుపరంగా మార్పు చేసిన దోమలను ప్రవేశపెట్టాలని జిబౌటి దేశం నిర్ణయించింది.